# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 28 మార్చి, 2024 | పేజీలు : 05


## మంత్రి సురేఖను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/పాలకుర్తి : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ అటవీశాఖ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్‌పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు మొలుగూరి యాకయ్య, నారగోని ఎల్లయ్య, ఉపేందర్, తదితరులున్నారు.



# మంచినీటి సమస్య తలెత్తుతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి సమస్య తలెత్తుతే ప్రత్యాన్మయంగా ప్రైవేట్ బోర్వెల్స్ ద్వారా నీటి సరఫరా చేయు విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీలో మంచినీటి సరఫరా, ఇంటి పన్నులు వసూళ్లు,ఇంటింటి నుంచి వ్యర్థాలు సేకరణ తదితర అంశాలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ప్రతి రోజు వార్డుల్లో పర్యటిస్తూ ఐదు మంది ద్వారా మంచినీటి సరఫరా పై ఫీడ్ బ్యాక్ అందజేయాలని ఆయన సూచించారు. వ్యర్థాలు నుండి ఆదాయం సమకూరే విధంగా మున్సిపాలిటీని తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మంచి నీటి సరఫరాపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరణకు తక్షణమే మున్సిపల్ కార్యాలయంలో ఫోన్ నంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆయన పేర్కొ



న్నారు. మున్సిపాలిటీ లోని మంచి నీటి వాల్స్ రిపోర్టు, బోర్ వెల్స్ మ్యాపింగ్, ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా అంశాలపై నివేదిక అందజేయాలని అన్నారు. డ్రైన్లలో పేరుకుపోయిన వ్యర్ధాలు తొలగించి పరిశుభ్రం చేయాలని, వ్యర్ధాలు పేరుకుపోవడం వల్ల మురుగునీటి నిల్వ ఉంటుందని, తద్వారా దోమలు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. డ్రైనేజీల ఆక్రమణను అరికట్టాలని, డ్రైనేజీలపై నిర్మాణాలను తొలగించేందుకు సంబంధిత యజమాలకు నోటీసు జారీ చేయాలని పేర్కొన్నారు. అయినప్పటికీ తొలగించకపోతే మున్సిపాలిటీ ద్వారా తొలగించి అందుకు అయిన వ్యయాన్ని వసూలు చేయాలని అన్నారు. మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని, అందుకు వార్డుల వారిగా చేపట్టిన నూతన నిర్మాణాలు, వెంచర్లపై నివేదికలు అందచేయాలని తెలిపారు. అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో చేపట్టిన పనులు మంజూరు చేసిన గ్రాంటు నిధులు, పెండింగ్ పనులు, పెండింగ్ నిధులు, చెల్లించిన నిధులపై నివేదిక అందజేయాలని మున్సిపల్‌కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీలో 71 శాతం మాత్రమే ఇంటి పన్నులు వసూలు చేశారని మిగిలిన 29 శాతం పన్నులు వసూళ్లకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పన్నులు చెల్లించని డిఫాల్టకు నోటీసులు జారీలు చేయాలని పేర్కొన్నారు. గతంలో పెండింగ్ ఉన్న పన్నులతో సహా వసూళ్లు చేయాలని అన్నారు. పన్నులు వసూళ్లు తక్కువ చేసిన సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆయన మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పన్నులు వసూళ్ళలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, డిఈ త్రినాధ్, ఎఈ మానస, మేనేజర్ స్వామి, డిపిఓ సునీల్, ఆర్ ఐ భాస్కర్ పాల్గొన్నారు.

# సెక్టార్ అధికారులకు మాక్ పోల్ శిక్షణ



### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** నిర్వహణలో సెక్టార్ అధికారుల ది కీలక భాద్యతని జిల్లా ఎన్నికల అధికారిఎన్నికల , జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడినప్పటి నుండి ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలక బాద్యతలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సంగారెడ్డి, పటాన్ చెరు పరిధిలోని సెక్టార్ అధికారులకు పోలింగ్ నిర్వహణపై మాక్ పోల్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎల్‌సిడి ప్రాజెక్టర్ ద్వారా మాక్ పోల్ డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరి క్రాంతి మాట్లాడుతూ సెక్టార్ అధికారులకు సాంకేతిక అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల అధికారులు గతంలో ఎన్నికల విధులు నిర్వహించినా శిక్షణ అనేది చాల ముఖ్యమైనదని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ రోజు ప్రతి పోలింగ్ స్టేషన్ లలో మాక్‌పోలింగ్ నిర్వహించాలని పోలింగ్ ప్రారంభానికి 90 నిముషాల ముందు ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని తెలిపారు. ప్రతి సెక్టార్ అదికారులకు 12 పోలింగ్ స్టేషన్ ల పరిధి ఉంటుందని, సెక్టార్ అధికారులు ప్రతి పోలింగ్ స్టేషన్లో మౌళిక సదుపాయాలు ,ఓటర్ లిస్టు ముందుగా పరిశీలించాలన్నారు. పిఓలకు 01.04.2024 న ఏపిఓ లకు 02.02.2024 తేదీలలో ఎన్నికల శిక్షణ ఉంటుందని ఎన్నికల విధుల ఉత్తర్వుల ప్రకారం ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాలని, హాజరు కాని వారికి షోకాజ్ నోటీసులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఏఆర్‌ఓలు తహసీల్దార్లు ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో ట్రైనింగ్ మెటీరియల్ అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సమావేశ మందిరంలో ఈవీఎంలు ఏర్పాటు చేసి మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్‌ఓ పద్మజా రాణి, ఆర్డీలు ,నోడల్ అధికారులు, సిబ్బంది హాజరైనారు.

## కరువును రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్



వివరాలు మెయిన్‌లో...

## మెదక్ జిల్లాలో 100 శాతం ఓటింగే లక్ష్యం




వివరాలు మెయిన్‌లో...

# వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ వేసవికాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో, నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, మున్సిపల్ కమిషనర్, వార్డు అధికారులు తో సమావేశం నిర్వహించి తాగునీటి సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ, సిఎస్ శాంత కుమారి త్రాగునీటి సమస్యలపై జిల్లాల వారీగా చేపడుతున్న చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించిన మేరకు జిల్లా కలెక్టర్ వారి సలహాలు సూచనలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో త్రాగునీటి సమస్యను నివారించేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వేసవికాలం ప్రారంభమైనందున నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. అలాగే గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో మళ్లీ రిపీట్ కాకుండా చూడాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా చివరిలో ఉన్న ఆయా గ్రామాలలో నీటి సరఫరాకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ఏఇలు అన్ని గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో కలిగే సమస్యలు గుర్తించి సరిచేయాలని అన్నారు. త్రాగు నీటిని వృధా చేయకుండా ఎలా ఉపయోగించాలో గ్రామాలలో ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ ఆఫీసర్స్ సమక్షంలో ప్రజలతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నీరు వృధా చేయకుండా వాడుకోవడం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు ఎంపిఓ, పంచాయతీ సెక్రటరీలు మున్సిపల్ కమిషనర్, వార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపి



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్ లో జరిగిన బానోత్ మంగలిబాయివీరన్న నాయక్‌ల కూతురు సాయి ప్రియ అఖిల నాయక్‌ల వివాహ వేడుకలకు మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపి డాక్టర్ అజ్మీర సీతారాంనాయక్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బిజెపి చేరిక కమిటి ఇన్‌చార్జీ డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, కంభంపాటి పుల్లారావు, నాయకులు బాల్నె జగన్, మల్యాల వినయ్ కుమార్, మినుముల రాజు, గోల్యానాయక్, గూడూరు సందీప్, విజయ్‌సింగ్, సామల ప్రవీణ్‌కుమార్, గంధం రాజు, కోంకిస విఘ్నేష్, చిలువేరు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరి క్షేత్రానికి రూ.10 లక్షల 68 వేల హుండీ ఆదాయం



**ప్రజాపక్షం/గజ్వేల్ :** నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ హుండీ లెక్కింపు బుధవారం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీమతి అన్నపూర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి రూ.10,68,968 లు ఆదాయం రాగా, ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ శివరాజ్, ఆలయ సిబ్బంది సుధాకర్, నరేందర్, పాండు, నరసింహులు, భ్రమరాంబికా సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఈ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వెచ్చించనున్నట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీమతి అన్నపూర్ణ పేర్కొన్నారు.

## సిరిసిల్ల రాజయ్యను సన్మానించిన ధర్మకర్తలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలో ఉన్న ఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి దేవస్థాన సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతరలో స్వామివారిని స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వింజమూరి రమణ, వేల్పుల సదానందం, ఆరెల్లి శ్రీనివాస్, కనపర్తి రాజు, పెద్దమ్మ సురేష్, జన్ను శైలజ, మూల సరోత్తంరెడ్డి, అల్లం సాయిచరణ్ పటేల్, పెనుగుల అశోక్‌కుమార్, సంగాల ప్రశాంత్‌కుమార్, చల్లా సుమంత్ యాదవ్, అటికం శ్రీనాథ్‌గౌడ్, రాజయ్యలను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రైతుల ఆత్మహత్యలకు కారణం గత బిఆర్‌ఎస్ పార్టీ



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రైతుల ఆత్మహత్యలకు కారణం గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యమేనని డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆరోపణలు చేశారు. మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామంలో రెవెన్యూ అధికారుల కారణంగా ఆత్మహత్య చేసుకున్న రఘుపతి కుటుంబాన్ని బుధవారం కొమ్మూరి పరామర్శించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రైతు రఘుపతి ఆత్మహత్యకు కారణమైన సీనియర్ అసిస్టెంట్ కె సుమన్‌ను సస్పెండ్ చేయాలని,భూమిని రికార్డులో నమోదుచేయాలని డిమాండ్ చేశారు. రైతు కుటుంబానికి వారి ఆడబిడ్డల చదువులకు అన్ని విధాల భరోసాగా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, నాయకులు జంగిటి విద్యానాద్, అరగొండ పరుశరాములు, అల్వాల ఎల్లయ్య, మాసపేట రవీందర్‌రెడ్డి, శివరాజు యాదవ్, దిడిగ రమేష్, నిడిగొండ శ్రీనివాస్, మసూద్, మేకల రాజు, పిన్నింటి నారాయణ రెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, క్రాంతి, భాగ్యలక్ష్మి, సత్యానారాయణ, గాలికృష్ణ, నజీర్, బాబు, నాయకులు పాల్గొన్నారు.

## మృతుడు రఘుపతి భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలన



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మృతుడు రఘుపతి భూమికి సంబంధించిన విషయాన్ని క్షేత్రస్థాయిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని పరిశీలన చేశారు. బుధవారం మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామానికి చెందిన మృతుడు కొమ్మాట రఘుపతి సంబంధిత భూమి కొన్నె గ్రామశివారులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని క్షేత్రస్థాయిలో భూమికి సంబంధించిన రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అలాగే క్షేత్రస్థాయిలో భూమికి సంబంధించిన డిప్యూటీ సర్వేయర్‌తో సర్వే చేయించి భూమికి సంబంధించిన విషయాలను రైతులు తెలిపిన వాంగ్మూలాలను, భూమికి సంబంధించిన పత్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేధికను కలెక్టర్‌కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. తహశిల్దార్ విశాలాక్షి, డిప్యూటీ సర్వేయర్ నూకరాజు, ఎంఆర్ఐ మున్వర్, రెవెన్యూశాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

## సిపిఎస్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/కొత్తగూడ:** కొత్తగూడ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న సిద్దబోయిన సువర్ణ అనారోగ్యంతో మృతి చేందడంతో వారి కుటుంబానికి టిస్ సిపిఎస్ ఈయు కొత్తగూడ, గంగారం మండలాల కమీటిలు బుదవారం మండల కేంద్రంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు రాజమ్మ చేతుల మీదగా 30000 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం బాద్యులు వాసం ప్రభాకర్, సువర్ణపాక క్రిష్ణ,ముడిగ సుధాకర్, నీలం రమేష్, విజేందర్, ఇరులాల్, శ్రీలత తదితరులు పాల్గోన్నారు.

## చింతచెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** చింతకాయలు తెంపేందుకు వెళ్లి చెట్టు పై నుంచి కాలుజారి కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల్ ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొత్తకాపు నరేందర్ రెడ్డి (53) మంగళవారం సాయంత్రం పొలం దగ్గరికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. రాత్రి 9 అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై పొలం దగ్గరికి వెళ్లి చూడగా నరేందర్ రెడ్డి చింతచెట్టు కింద తలకు తీవ్ర రక్త గాయాలై పడి ఉన్నాడు. చింతకాయలు తెంపడానికి చెట్టు పైకెక్కి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి మృతి చెందినట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పంచినామా నిర్వహించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## లక్ష్మణ్‌సింగ్ భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** లింగాలఘనపురం మండలం నెల్లుట్ల శివారులోని ఠాగూర్ లక్ష్మి న్ సింగ్ భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వయించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ఠాగూర్ లక్ష్మ న్ సింగ్ పలు సర్వే నెంబర్లతో తప్పుపపపపపపడు లెక్కలు చూపి భూమి కాజేవాడన్నారు. ఆ భూములపై కోర్టులో కేసు నడుస్తుందని, అందుకే ఆయన పేర ఉన్న భూములపై రిజిస్ట్రేషన్ చేయరాదని, చేసిన రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని కోరారు. అధికారులు స్పందించకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి ఆహాల్య, లింగాలఘనపురం మండల బాధ్యులు తూటి దేవదానం, మండల కమిటి సభ్యులు రాపోలు సమ్మయ్య, మాఇరేడు వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** తాళ్లపల్లి బక్కయ్య మంగళవారం తాటిచెట్టుపై నుండి ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోదైర్యం అందించి, రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, లింగం, పోశయ్యగౌడ్, రాజేశ్వర్‌గౌడ్, జోగులాల్ నాయక్, రాజారాం, అశోక్, ఉమేష్, పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** సీనియర్ జర్నలిస్టు, ఐజేయు అనుబంధ టీయూడబ్ల్యూజే ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి ఎం.సుధాకర్ రావు కుటుంబానికి రూ10వేల ఆర్థిక సహయం అందించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల శాఖ అందించిన ఈ ఆర్థిక సహయాన్ని ఐజేయు సీనియర్ నాయకులు దాసరి క్రిష్ణా రెడ్డి, టీయూడబ్ల్యూజే హన్మకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్‌లు సుధాకర్ రావు సతీమణికి బుధవారం హన్మకొండలోని వారి స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా ఐజేయు సీనియర్ నాయకులు దాసరి క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ సుధాకర్ రావు కుటుంబానికి మరిపెడ జర్నలిస్టులు ఆర్థిక సహయం అందించడం హర్షణీయమని అన్నారు. సుధాకర్ రావు ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూనియన్‌కు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.

# వాజేడు, వెంకటాపురం మండలాలను భద్రాచలం డివిజన్‌లో విలీనం చేయాలి

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** వాజేడు, వెంకటాపురం మండలాలను భద్రాచలం డివిజన్‌లో విలీనం చేయాలని జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వెంకటాపురం మండలం నూగూరు గ్రామంలో జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి పాల్గొని మాట్లాడుతూ వాజేడు, వెంకటాపురం మండల ఆదివాసులను విభజించి పాలించిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఆదివాసులను ముక్కలు చెక్కలుగా విభజించి ఆదివాసులకు తీరని అన్యాయం చేశారని, షెడ్యూల్ ఏరియాను విభజించే హక్కు ఏ రాజకీయ పార్టీ నాయకులకు లేదని, ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసీలను విభజించాలంటే గవర్నర్ ఆమోదించాలని, గవర్నర్ ఆమోదం లేకుండా రాజకీయ పార్టీల ఓటు బ్యాంకు కోసం పనిచేస్తే మాత్రం ఏజెన్సీ ప్రాంతాలకు ఏ రాజకీయ పార్టీలను రాకుండా అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. నిజంగా ఆదివాసీలపై ప్రేమ ఉంటే రాజకీయ పార్టీ నాయకులు వెంకటాపురం మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఇంత వరకు ఎందుకు రాలేదని రాజకీయ పార్టీలను సూటిగా ప్రశ్నించారు. ఆదివాసీల బతుకులతో రాజకీయ పార్టీలు చెలగాటమాడుతున్నారని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం చింతూరు, కూనవరం, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు, మండలాలను విభజించాలంటే ఆదివాసులను అభిప్రాయాలు తీసుకొని రాష్ట్రపతి ఆమోదం పొంది విభజించాలి కానీ ఎవరి ఆమోదం పొందకుండా ఏజెన్సీ మండలాలను విభజించే హక్కు ఉందా అని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా ఆదివాసీ న్యాయ కళాశాల కోసం యువత ఉద్యమించిన అవసరం ఎంతైనా ఉందని, మహబూబాబాద్ ఎంపి పార్లమెంట్ సీటును రాజకీయ పార్టీలకు దమ్ముంటే ఆదివాసీ సంఘాల నుండి ప్రకటించాలని లేదంటే ఏ రాజకీయ పార్టీలు ఆదివాసీ గూడాలోకి వచ్చి ఆదివాసీ ఓట్లను అడిగే నైతిక హక్కు ఏ రాజకీయ పార్టీలకు లేదని ఆయన ముక్తకంఠంతో అన్నారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు చింత మోహన్, ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, కార్యదర్శి మట్టి రమేష్, మండల నాయకులు కారం రాజబాబు, నవీన్, సంతోష్, చంటి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



## అన్నారం షరీఫ్ తైబజార్ వేలం ఖరారు

**ప్రజాపక్షం/పర్వతగిరి:** మండలంలోని అన్నారం షరీఫ్ తైబజారు వేలం ఖరారైనట్లు స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ పాక శ్రీనివాస్ తెలిపారు. 2024.25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 33.95 లక్షలకు షేక్ సమీన్ సాలెహ దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ వేలం పాటలో సెక్రటరీ మొహినొద్దీన్, సిబ్బంది యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు



**ప్రజాపక్షం/వేలేరు:** హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలోని జిల్లాప్రజాపరిషత్ పాఠశాల,సెయింట్‌ఫ్రాన్సిస్ పాఠశాల చీఫ్‌సూపరింటెండెంట్‌లు గొరిశెట్టి రాజన్న,ఎండి నయీంపాషా,డిపార్టుమెంటల్ ఆఫీసర్లు రాజు,గ్రేవియర్ ఆధ్వర్యంలలో జరుగుతున్న పదవతరగతి పరీక్షాకేంద్రాల వద్ద వేలేరు ఎస్సై హరిత గట్టిబందోబస్తునిర్వహణలో భాగంగా మంగళవారం జిల్లా ఫ్లైయింగ్ స్క్వాడ్ రాంకిషన్‌రాజు బృందం ఆధ్వర్యంలో పరీక్షాకేంద్రాలను తనిఖీచేశారు ఈసందర్భంగా రాంకిషన్‌రాజు మాట్లాడుతూ పరీక్షకేంద్రాలవద్ద పోలీసులు గట్టిబందోబస్తును నిర్వహించడం జరిగిందని పరీక్షకేంద్రాలవద్ద ఎలాంటిఅవాంచనీయసంఘటనలకు తావులేకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ



**ప్రజాపక్షం/పరకాల:** కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వరంగల్ జిల్లా రైతు బంధు మాజీ కో ఆర్డినేటర్ బొల్లె బిక్షపతిని బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బిక్షపతి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. చల్లా ధర్మారెడ్డి వెంట పరామర్శించిన వారిలో నడికుడ మండల దురిశెట్టి చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## నాణ్యత లేని పనులు...అధికారుల పట్టింపు కరువు

**ప్రజాపక్షం/ములుగుజిల్లా ప్రతినిధి:** వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా రూ.5లక్షలతో మంజూరైన సిసి రోడ్ల పనుల్లో నాణ్యత కరువయ్యిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పనుల్లో నాణ్యత తిలోదకాలు వదులుతున్నారని, ఈ పనులపై అధికారుల పట్టింపు కరువయ్యిందని ప్రజలు వాపోతున్నారు. కాంట్రాక్టర్లు అధికారులతో కలిసి పనులు ప్రారంభించాలని, కానీ ఈ పనుల్లో అధికారుల ప్రమేయం లేకుండానే గతంలో శిథిలమైన సిసి రోడ్డును పూర్తిగా తీయకుండానే అదే రోడ్డుపై మరల సిసి రోడ్డును పోస్తూ కాసులు వెనుకేసుకోవాలని చూస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. దీనిపై వెంటనే అధికారులు చొరవ తీసుకొని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని సిసి రోడ్డును నాణ్యతగా నిర్మాణం చేయాలని కోరుతున్నారు.



## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ మైనార్టీల సంక్షేమశాఖ, హైదరాబాద్ వారు యుపిఎస్‌సి సివిల్..2025 పరీక్ష కోసం 2024...25 విద్యా సంవత్సరంలో మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ములుగు ఈపి ప్రేమలత ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి శిక్షణకు రిజర్వేషన్లు నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరిలలో వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుంది. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్‌లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవలెనని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుంది. UPSC CSAT....2025 సివిల్ సర్వీసెస్ APTITUDU టెస్ట్‌లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని సాధారణ ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ అభ్యర్థుల ద్వారా ఆన్‌లైన్ www.tmreistelangana.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయి. దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ ఏప్రిల్ 12, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న అన్ని జిల్లా కేంద్రంలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించబడునని, అభ్యర్థుల తల్లిదండ్రుల యొక్క వార్షిక ఆదాయం 5 లక్షల కన్న తక్కువగా ఉండాలని, అర్హులైన ఆసక్తి కలిగిన మైనార్టీ విద్యార్థుల

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మృతుని కుటుంబానికి మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. బుధవారం మండలంలోని కొడవటూరు గ్రామానికి చెందిన పందరి భక్తేశ్వర్ గుండెపోటుతో మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను గంగం సతీష్‌రెడ్డి పరామర్శించి వారికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మినలాపురం కనకయ్య, సీనియర్ నాయకులు కరికె కరుణాకర్, కందారం కనకచారి, మల్లం రాజమల్లయ్య, ఏళ్ల యాకం రెడ్డి, ఏశబోయిన బాల సిద్దులు, పుర్ర రాంరెడ్డి, చెట్టె చిన్న అయిలయ్య, యువ నాయకులు మినలాపురం శివకుమార్, పుప్పాల గణేష్, వైలి సుమన్, ధ్రువన్ బాబు, చెట్టె శ్రీకాంత్, మినలపురం రాజు, మినలపురం కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి వివాహానికి పుస్తెమట్టెలు అందజేత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని వీఎస్ఆర్ నగర్ గ్రామంలో నిరుపేద కుటుంబమైనటువంటి జిట్ట కొమురయ్య కలవ్వ దంపతుల రెండవ కుమార్తె జిట్ట శ్రీవాణి వివాహానికి వీఎస్ఆర్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి వాణిశ్రీ దంపతులు పుస్తె మెట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోనేటి స్వామికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ అనసూర్య, చవాన్ నరేష్, యాదగిరి, సోమిరెడ్డి, అన్వర్, యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనుంజయ్, కుమార్, కోనేటి నరేష్, యోగి శ్రీకాంత్, సాయి, మహేష్, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.



## పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధిగా రమేశ్‌గౌడ్



**ప్రజాపక్షం/సంగెం:** మండలంలోని ఎలూరు రంగంపేట గ్రామానికి చెందిన జనగాం రమేష్ గౌడ్ పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పాల్ నియామక పత్రాన్ని అందచేశారు. కాగా రమేశ్‌కు ఈ పదవి రావడానికి మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఆశీస్సులతో ఈ ఎంపిక జరిగినట్లు రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. పార్టీ కోసం 30 ఏళ్ల కాంగ్రెస్‌కు గెలుపుకై కృషి చేస్తున్నాన్నారు. నా కృషి ఫలితంగా నన్ను గుర్తించి ఇంత పెద్ద పదవి రావడానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## సిమెంట్ బ్రిక్స్‌ల తయారీతో రోగాలబారిన పడుతున్నాము రక్షించండి

**ప్రజాపక్షం/వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచరగ్రామంలోని లిటిల్‌స్టార్ స్కూల్ సమీపంలోని కాలనీవాసులు మంగళవారం కాలనీలో నిరసన తెలిపారు కాలనీలో గతకొన్ని సంవత్సరాలుగా సిమెంట్‌బ్రిక్స్ తయారు చేయడంవలన కాలనీలోని పెద్దలేకాకుండా చిన్నపిల్లలు కూడా వివిధరకాల రోగాలబారిన పడుతున్నారని కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు ఈసందర్భంగా కాలనీవాసులు బండ్ల కనుకాచారి,బండ్ల రఘురాం, వసంత, జల్లారి కోమల, చెటకూరి రవళి, మామిడాల రవళి, వెంకటమ్మ తదితరులు మాట్లాడుతూ పలుమార్లు ప్రభుత్వఅధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని ఆవేదన చేందారు ఇకనైనా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోండి మహాప్రభోఅని మొరపెట్టుకుంటున్నారు.



## జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైన కెజిబివి విద్యార్థి

**ప్రజాపక్షం/వేలేరు:** ఈనెల 14,15,16 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలోని నేరేడుపల్లి కెజిబివి గ్రౌండ్స్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్‌పోటీలలో హనుమకొండ జిల్లా తరుపున పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలో ఎంపికై ఈనెల 29న మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ పోటీలకు వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లి కెజిబివి పాఠశాల విద్యార్థిని స్రవంతి ఎంపికైనందుకు హనుమకొండ జిల్లా డిఇఒ అబ్దుల్‌హై,జిసిఒ సునీత,పాఠశాల సెషల్‌ఆఫీసర్ స్రవంతి,వ్యాయామ ఉపాధ్యాయురాలు కిరణ్‌మయి,ఉపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలిపారు



## తహసీల్దార్ కోమి ఎదుట పలువురుని బైండోవర్ చేసిన ఎస్సై హరిత

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని కన్నారం గ్రామానికి చెందిన తొమ్మిది మందిని మండలతహశీల్దార్ హెచ్ కోమి ఎదుట బైండోవర్ చేసినట్లు వేలేరు ఎస్సై హరిత సోమవారం తెలిపారు,ఎస్సై హరిత వివరాల ప్రకారం కన్నారం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు గ్రామశివారు చెరువులో జెసిబి,ట్రాక్టర్లతో మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే సమాచారం తెలుసుకున్న గ్రామానికి చెందిన ఓవర్గం వారు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణతో ఇరువురు మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇరువర్గాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి మరోమారు ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఉండాలని హెచ్చరిస్తూ మండలతహశీల్దార్ హెచ్ కోమి ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో 8 ఏళ్ల బాలుడు మృతి



**ప్రజాపక్షం/జనగామ రూరల్ :** జనగామ మండలంలోని పెంబర్తి కోళ్ల ఫాం వద్ద హన్మకొండహైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో 8 ఏండ్ల ఆటులు ఈశ్వర్ మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం రఘునాథపల్లి మండలం నక్కబొక్కలతండాకు చెందిన గుగులోతు తిరుపతి మిరపకాలయ వ్యాపారం చేస్తాడు. తన ఎనిమిదేండ్ల కొడుకు ఈశ్వర్‌తో కలిసి ఆటోలో శ్రీనివాసపురం గ్రామంలో మిరపకాయలు అమ్ముకొని జనగామకు వస్తుండగా పెంబర్తి రైల్వే గేటు వద్ద హైదరాబాద్ నుండి జనగామ వైపు వస్తున్న కారు ఢీకొట్టింది. బాలుడు ఈశ్వర్ అక్కడికి అక్కడే మృతి చెందగా తిరుపతికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని జనగామ ఏరియా హాస్పటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న తండా వాసులు హాస్పటల్‌కు చేరుకొని కన్నీరు మున్నీరయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని వనపర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ ఉంగరాల శ్రీధర్ తల్లి భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే కడియం వెంట జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పోకల శంకరయ్య, బీఆర్ఎస్ మండల పార్టి ప్రధాన కార్యదర్శి గువ్వల మల్లేష్, మద్దూరి శ్రీను, వంచ నర్సిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడిపెల్లి శ్రీను, పాక్స్ డైరక్టర్ వేముల కృష్ణారెడ్డి, బుషిగంపల ఆంజనేయులు, మాడపు చంద్రయ్య, పల్లా కృష్ణారెడ్డి, తదితరులున్నారు.

## చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన ఆర్డీవో వెంకన్న



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని జీడికల్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చెక్‌పోస్ట్ ఏర్పాటుచేయగా బుధవారం స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవో వెంకన్న చెక్‌పోస్ట్‌ను పరిశీలించి వాహనాలను ఎలా తనిఖీ చేస్తున్నారో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వో వినయలత, అధికారులున్నారు.

## కడియం కావ్యని కలిసిన ఎంపీపీ



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టి అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యని జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, లింగాలఘణపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యకు అధిక మెజార్టీ ఇచ్చి ఎంపీగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## ఆరూరి రమేష్‌ను కలిసిన బీజేపి శ్రేణులు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** బీజేపి వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్‌ను బుధవారం నియోజకవర్గ బీజేపి నాయకులు హన్మకొండలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో బీజేపికి అధిక మెజార్టీ ఇచ్చేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. రమేష్‌ను కలిసిన వారిలో బీజేపి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టి అధ్యక్షుడు దుంపల సంపత్, మాజీ మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, రామారావు, నిరంజన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్, తదితరులున్నారు.

# మతతత్వ పార్టీలకు గుణపాఠం చెప్పాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** మతతత్వ పార్టీలకు తగిన సమయంలో గుణపాఠం చెప్పాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కార్మిక సంఘాలతో జిల్లా విస్తృతస్థాయి సమావేశం కంపెటి రాజన్న అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలడుగు భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అనుసరిస్తున్న మతతత్వ నిరంకుశ కార్పొరేట్ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో రైతులకు కనీసం మద్దతు ధర ప్రకటించలేదని ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వకుండా బడా పారిశ్రామి కవేత్తల కొరకు ప్రజాస్వామ్యాన్ని పణంగా పెట్టి అంబానీ ఆదాని వ్యాపారవేత్తలకు ప్రజాధనాన్ని వినియోగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఉన్నటువంటి మున్సిపాలిటీ కార్మికులకు ఒకే రకమైన వేతనాలు అమలు కావడం లేదని,పొరుగు రాష్ట్రాల లో 21,000 అమలవుతున్న తెలంగాణలో మాత్రం 16000 వేతనం అమలు చేస్తున్నారని మోడీ చెప్పేది ఒకటి చేసేది ఒకటి అనే విధంగా ఉందని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులుగా బందు సాయిలు,ఉపాధ్యక్షులుగా కంపేటి రాజయ్య, జయప్రద, రాజబాబు, కార్యదర్శిగా చెన్నూరి రమేష్ , సహాయ కార్యదర్శులుగా ఆకుదారి రమేష్, అడప సంతోష్,కోశాధికారిగా కొండ లక్ష్మి, 23 మందిని జిల్లా కమిటీ లోకి తీసుకోవడం జరిగింది. కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రకటించారు. కార్యక్రమంలో సిఐటియు సిఐటియు రాష్ట్ర నాయకులు జే వెంకటేష్ సీఐటీయూ,జిల్లా అధ్యక్షులు బందు సాయిలు, సిఐటియు జిల్లా కార్యదర్శి చెన్నూరు రమేష్, సిఐటియు జిల్లా నాయకులు కంపేట రాజన్న, వెలిశెట్టి రాజన్న, పొలం రాజేందర్,ఆకుదారి రమేష్ వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్టీసీ అంగన్వాడి ఆశ విద్యుత్తు మున్సిపాలిటీ హమాలి భవన నిర్మాణ సంఘు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# నాగులమ్మకు ప్రత్యేక అభిషేకాలు

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామం లో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగ లో భాగం గా రెండోవ రోజైన బుధవారం ఉదయం శ్రీనాగులమ్మ మూల విరాట్ కు బాడిశ రామకృష్ణ స్వామీజీ పూజలు నిర్వహించి, వివిధ పత్ర దళాలతో, పుష్పాలతో, పసుపు, కుంకుమ, తేనె మరియు గోదావరి పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణం లో ఉన్న సమ్మక్క సారక్క, పగిడిద్దరాజు గోవిందా రాజు ఘుడికమారాజు, ఎర్రమ్మ, కంఖ నాగుల గద్దెల వద్ద పూజారులు, వడ్డెలు డోలు వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ నాగులమ్మ అమ్మవారికి సంబంధించిన ఏల్పుల జెండాలను అలంకరించి, ధూపాన్ని వేసి, జలకం పూజారి మడకం లక్ష్మయ్య జలకం జల్లుతూ పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యం లో నిర్వహించగా, పూజారులు, వడ్డెలు బాడిశ నాగరమేష్,మడకం లక్ష్మయ్య,సోడి సత్యం ,మూాయబోయిన శివ,కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కోర్స శ్రీకాంత్, చౌలం భవానీ, కట్టం సమ్మక్క, తుర్స చిన్నాబ్బాయి, సోడి శ్రీను, ఇర్ప రామ కృష్ణ, కొమరం ధనలక్ష్మి, కొమరం పాపరావు, ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి, మడకం రాజేశ్వర్ రావు, కోర్స ముసలయ్య, కారం సాంబయ్య, మడకం రమేష్, కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సొంత నిధులతో బోర్ వేయించిన సామాజిక సేవకులు

**ప్రజాపక్షం/జహీరాబాద్:** కులమతాలకు అతీతంగా ప్రజలకు సేవ చెయ్యడంలో ఆయనకు ఆయనే సాటి, నిరుపేద ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరించే వ్యక్తిత్వం ఆయన సొంతం, వ్యక్తి సమస్యనే చూస్తాడు గాని వ్యక్తి పేరు అడగని నైజం ఆయనది. సమస్యతో తన వద్ద వచ్చే వారికి చిరునవ్వుతో పరిష్కారం చూపే వ్యక్తియే సామాజిక సేవకుడు ఖిజర్ యఫై అని ప్రజల్లో బలమైన అభిప్రాయం ఉండటం విశేషం. తమకు తాగునీటి సమస్య ఉందనే విషయాన్ని గ్రామస్తులు సామాజిక సేవకులు ఖిజర్ యఫై దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం అర్ధరాత్రి సంగరెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని ఉగ్గేల్లి తండాలో తాగునీటి సమస్య తీర్చేందుకు ఖిజర్ యఫై సొంత ఖర్చుతో బోర్ వేయించారు. సుమారు 4 ఇంచులు నీరు పడటంతో తండా వాసులు హర్షం వ్యక్తం చేస్తు సామాజిక సేవకులు ఖిజర్ యఫైకి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో బోర్ కు మోటార్ బిగించి తాగునీటి కొరత లేకుండా చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖిజర్ యఫై మాట్లాడుతూ గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఉగ్గేల్లి తండాలో తాగునీటి కోసం బోర్ వేయించి ఇవ్వాలని కోరడంతో తన వంతు సహాయంగా బోర్ వెయ్యడం జరిగిందని, త్వరలో మరి కొన్ని గ్రామాల్లో బోర్లు వేయాలని కొరినందున తప్పకుండా వేస్తామని, సేవలోనే దేవుడు ఉన్నాడని ప్రజలకు సేవ చేసే అవకాశం అందరికి రాదని, సేవచేసే భాగ్యం తనకు దక్కడం తన అదృష్టమని అన్నారు. గతంలో కూడా నియోజకవర్గ పరిధిలోని శేకపూర్, గురుజువాడ, సిద్దాపూర్ తండా, బిడెకన్న, అర్జున్ నాయక్ తండా, సజ్జపూర్ తదితర గ్రామాల్లో తాగునీటి బోర్లు వేయించిన విషయం తెలిసిందే.



# పురపాలనలో గాడి తప్పిన పాలన వ్యవస్థ

**ప్రజాపక్షం/జహీరాబాద్:** అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్టు జహీరాబాద్ సంఘం పరిస్థితి ఉందని, పురపాలక పరిధిలోని పాత 24 వార్డులతో పాటు మున్సిపాల్టీలో విలీనమైన గ్రామాలను కలిపుకొని 37 వార్డులుగా ఉందని, గత కొన్ని నెలల నుంచి పారిశుద్ధం, వీధి దీపాలు ఏర్పాటు ప్రజా సమస్యలు తీర్చడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని స్థానిక మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా నిలిచిపోతుందని, నూతనంగా మున్సిపల్ లో విలీనమైన గ్రామాలలో ఇంటి అసెస్మెంట్ నెంబర్ల కోసం దరఖాస్తు చేసుకున్న పేద ప్రజలు నెలల తరబడి మున్సిపాలిటీ చుట్టూ తిరుగుతున్నారని, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని, కేవలం చేతులు తడుపుతే గాని జహీరాబాద్ మున్సిపాలిటీలో పనులు కావడం లేదని, స్థానిక వార్డులలో గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన వీధి దీపాలు పాడైపోయిన కనీసం ఇప్పుడు వాటిని మార్చే సిబ్బంది కూడా కరువయ్యారని, గత మాసంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారని, అయినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం అని, జహీరాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పడిన కాలనీలలో వందల సంఖ్యలో బహుళ అంతస్తుల నిర్మాణాలు, జాతీయ రహదారిపై పలు వాణిజ్య కేంద్రాలకు సంబంధించిన నిర్మాణాలు ఏర్పడ్డాయని, నిర్మాణాలు చేపట్టి సంవత్సరాలు గడుస్తున్న నిర్మాణాలకు ఆస్తిపన్నును కేటాయించి వసూలు చేయడం లేదు, అధికారుల ఉదాసీనేత వలన మున్సిపాలిటీకి కోట్ల రూపాయలలో వచ్చే ఆదాయం కోల్పోవలసి వస్తుందని, ఇప్పటికైనా జిల్లా ఇంచార్జ్ మంత్రి, కలెక్టర్ జహీరాబాద్ పురపాలక సంఘంపై శ్రద్ధ వహించి పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకొని వెంటనే ప్రజలకు ఇబ్బంది కల్పించకుండా వారి పనులను త్వరగా పూర్తి చేయాలని పట్టణంలో మరియు విలీన గ్రామాల్లో కూడా ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా చూడాలని సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్ డిమాండ్ చేశారు.



# హరీష్‌రావు, వెంకట్రామ్‌రెడ్డిలపై రఘునందన్‌రావు ఆగ్రహం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** మాజీ మంత్రి హరీష్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డిలపైన బీజేపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేసారు. బుదవారం నాటు సంగారెడ్డి పట్టణంలోని అసెంబ్లీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ద్వారక రవి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపి అద్యక్షులు శక్తి కేంద్రం చార్జీలు, కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు పాల్గొన్ని మాజీ మంత్రి హరీష్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డిలపై మండి పడ్డారు. కొజ్జా నా కొడుకుని ,చేతగాని వాడని వెంకట్రామీరెడ్డి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ ఎంపి టికెట్ ను వంద కోట్లకు అమ్ముకున్నారని రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న భూములను ఎకరాకు వంద కోట్ల చొప్పున 10 ఎకరాలను అప్పట్లో కొన్నాడని ఆరోపించారు. మెదక్ జిల్లాలో నాయకులే లేరా అన్ని ప్రశ్నించారు. ఇతర ప్రాంతాల వారికి టికెట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని మెదక్ జిల్లలపై తన పెత్తనం చూపెట్టుకోవడం మానుకోవాలని దమ్ముంటే కరీంనగర్ లో పోటీ చేయాలని రఘునందన్ రావు, హారీష్‌రావులపై విరచుకుపడ్డారు. రఘునందన్‌రావు కలెక్షన్ కింగ్ అంటావా మీ లెక్క రఘునందన్ అక్రమంగా అన్యాయంగా డబ్బు సంపాదించలేదని అరేయ్ హరీష్ దమ్ముంటే సంగారెడ్డి అంబేద్కర్ చౌక్ వద్దకు రా బట్టలూడదీష్ కొడతా మల్లోకసారి రఘునందన్ రావు ఎత్తి చూసిసి రఘునందను ఊరు కోడు మేము కూడా ఉప్పు ,కారం తిన్న వాళ్లమే అని ఉద్రేకంగా అన్నారు. కేసీఆర్ ది కుటుంబ పాలనని వేల కోట్ల ఆస్తులు సంపాదించారని, పటాన్‌చెరులో హరీష్‌రావు అక్రమ మైనింగ్ నిర్వహించారని త్వరలోనే జైలుకు పోవడం ఖాయమన ఇది ప్రజలందరూ గమనించాలని మీడియా సాక్షిగా తెలియపరచారు. ఇక నుండి మీడియా కూడా ప్రజలకు ఉన్నది ఉన్నట్లుగా చూపించాలని మీడియా మిత్రులను కోరారు. ఇప్పటి వరకు దేశంలో మన ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పతకాలను తెలంగాణ అందించిన ఫలాలను ప్రజలకు తెలియపరచాలన్నారు. కార్యకర్తలు అందరూ బారీ మెజార్టీ సాదన దిశలో పనిచేయాలని దిశా నిర్దేశంచేసారు. కార్యక్రమలో సంగారెడ్డి జిల్లా అద్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, సంగారెడ్డి అసెంబ్లీ ఇన్చార్జీ పులిమామిడి రాజు మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కొవ్వూరి సంగమేశ్వర్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఓదెల మాణిక్‌రావు కొలుకూరి రాజశేఖర్ డాక్టర్ రాజు ,సుదాకర్ రెడ్డి, ప్రచారీ కొండాపురం జగన్, ద్వారక రవి, ప్రవీణ్,యాదవ్ బిజేపి మాడలాద్యక్షులు ,శక్తి కేంద్రం ఇన్చార్జ్‌లు మహిళా నాయకులు డాక్టర్ అరుణ, తేజస్వీని ,ఈశ్వర్‌రెడ్డి .మీనా గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మిత్రుడి జ్ఞాపకార్థంగా పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్ అందజేత..



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన వాసంపల్లి అశోక్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా మిత్రుని జ్ఞాపకార్థంగా బుధవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలోని విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు 40 వేల విలువ చేసే రెండు వాటర్ ప్లాంట్స్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పల్ నాగమణి, హెడ్ కానిస్టేబుల్ ఎల్ల గౌడ్, రవి, మిత్రులు సాయి చరణ్, అవోక్, బాబు, మురళి, శేఖర్, రమేష్, అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చూడాలి



**ప్రజాపక్షం/రేగోడు :** గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవాలని మెదక్ డిపిఓ యాదయ్య సూచించారు. బుధవారం రేగోడు గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామంలో తాగునీరు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రామ ప్రత్యేక అధికారి బాలలక్ష్మి గ్రామ కార్యదర్శి రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు డిఈవో




**ప్రజాపక్షం/రేగోడు:** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల నడుస్తున్నాయని మెదక్ డీఈవో రాధా కిషన్ అన్నారు మంగళవారం రాత్రి జరిగిన రేగోడు ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా డీఈవో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విద్యకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని నాణ్యమైన విద్యను అందించేందుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. పాఠశాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను చూసి ఆనందించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ మూర్తి, అల్లాదుర్గం మండల టిఆర్టియు అధ్యక్షుడు జనార్దన్ రిటైర్డ్ ఎంఈఓ అశోక్ కుమార్, సంగమేశ్వర్, పాఠశాల హెచ్ఎం అంజిబాబు తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనం కారు డి ఇరువురికి గాయాలు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నందగోకులు గ్రామానికి చెందిన మ్యాదరి కరుణాకర్ చౌడ స్వామి ఇద్దరు ద్విచక్ర వాహనంపై రామాయంపేట వైపు వెళ్తుండగా చేగుంటకు సంబంధించిన కారు వివాహ వేడుక విడుదల సందర్భంగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొని తీవ్ర గాయాల పాలయ్యారు మెరుగైన వైద్య నిమిత్తం కోసం రామాయంపేట ప్రభుత్వ నుండి హైదరాబాద్ కు తరలించారు.

## బిజెపి సన్నాహక కార్యక్రమం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** కొండాపూర్ మండల అద్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ఆద్వర్యంలో మల్కాపూర్ గ్రామంలో బిజేపి విస్తృత స్థాయ కార్యకర్తల సమావేశంలో మెదక్ పార్లమెంట్ బిజేపి అభ్యర్థి మాదవనేని రఘునందన్‌రావు ,జిల్లా అద్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జీ పులిమామిడి రాజుతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామానికి సిసి రోడ్లు ,హరిత హారం స్మశాణ వాటిక రైతు వేదికలకు కేంద్ర ప్రభుత్వ ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించిన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలము కమీషన్ ప్రభుత్వము మాత్రమే బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మన జిల్లాకు ఏలాంటి సంబందం లేదని, అతను పూర్తిగా అవినీతి పరుడని విమర్శించారు. వచ్చేది మోదీ ప్రభజనం దానిలో 400 సీట్లలలలో మెదక్ పార్లమెంట్‌కు కూడా ఒక్కటి బిజేపి గెలవబోతుందని ధీమా వ్యక్తంచేశారు కార్యకర్తలే పార్టీకి బలం అని ప్రతి ఒక్క కార్యకర్త బూత్‌ను గెలవాని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అద్యక్షులు శక్తి కేంద్ర ఇంచార్జీలు జిల్లా రాష్ట్ర నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి 53వ జన్మదిన వేడుకలు కార్యకర్తలు నాయకుల మధ్య బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం నర్సాపూర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆవుల రాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా ఎన్ఎస్‌యుఐ మెదక్ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్ ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలోనే రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం విజయవంతం అయ్యింది. అంతేగాక నర్సాపూర్ లోని డంగోరియా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు కరుణాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షవర్ధన్ గుర్రాల అశోక్, శ్రీనివాస్ గుప్తా, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, రామా గౌడ్, నరేష్, గోవింద్, అశోక్ గౌడ్, ఉదయ్ రషీద్, ఇలియాస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## నాణ్యత లేని నాసిరకం పనులు



**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** గోవిందరావుపేట మండలంలోని గ్రామాల్లో కొత్తగా ఎన్ఆర్ఈజిఎస్ సిసి రోడ్డు పనులు మండలంలోని కొన్ని గ్రామాల్లో గుత్తేదారుల చేతుల్లో అధికారులు పెట్టి పనులు చేయిస్తున్నారు. పనులు అయితే చేయిస్తున్నారు. గాని ఫలితం మాత్రం వారం రోజుల్లోనే తెలిసిపోవడం వలన గుత్తేదారులు ఏ విధంగా పనిచేస్తున్నారని చూసే ప్రజలకు అర్థమవుతున్న పర్యవేక్షించి అధికారులకు ఎందుకు అర్థం కావడం లేదు.

**అధికారుల నిర్లక్ష్యమే గుత్తేదారులకు అవకాశం**

సిసి రోడ్లు వేసేటప్పుడు గాని సిసి రోడ్ల పని పూర్తయిన వెంటనే గాని అధికారులు పర్యవేక్షించుకుంటు నాణ్యత లోపాలను తెలుసుకుంటు పర్యవేక్షించుకుంటు నాణ్యత లోపాలను తెలుసుకుంటు వారికి చెప్పడం వలన సిసి రోడ్లను నిర్మాణంలోనే క్వాలిటీగా నిర్మించడం జరుగుతుందని అలా కాకుండా గుత్తేదారులు ఇష్టానుసారంగా నాణ్యత లేకుండానే రోడ్లు వేసిన వారికి పర్యవేక్షణ లేకుండానే బిల్లులు చెల్లించడం వలన గుత్తేదారులకు అదే అనేవాయితీగా నడుస్తుంది.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సాయిప్రసన్న కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ముత్తారం, దర్దేపల్లి వాగుల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కంటతడి పెట్టిన డిసిసి మహిళ అధ్యక్షురాలు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతనిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విలేఖరుల సమావేశంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలైన ముద్దం తనకు కూర్చోవటానికి కనీసం సీటు ఇవ్వలేదని కంటతడిపెట్టారు. గతంలో సైతం జరిగిన మంత్రి విలేఖరుల సమావేశంలో తనకు సీటు ఇవ్వటం లేదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షురాలు నర్సారెడ్డి ముందే తనను అవమానపర్చారన్నారు. ఈవిషయాన్ని పిసిసిచీప్, సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు తాము బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎండనకా, వాననకా ఉద్యమాలు చేశామన్నారు. ఇప్పుడు ముందు వరుసలో ఉన్న కూర్చోన్న నాయకులు చాలమంది లేరని కంటతడితో చెప్పారు. తనను చిన్నచూపు చూడటం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి ముద్దం లక్ష్మి ని ఓదార్చి మరోసారి ఇలా జరుగకుండ చూస్తానని హామీనిచ్చారు.

## ఇథనాల్ కంపెనీ నిర్మాణ పనులను అడ్డుకున్న గ్రామస్తులు..



**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల పరిధిలోని పోతారం శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్మాణ పనులను బుధవారం నర్సింహులపల్లి గ్రామస్తులు అడ్డుకుని ఆందోళన చేపట్టారు.కంపెనీ నిర్మాణం చేపట్టడం వలన పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.విషయం తెసుకున్న స్థానిక ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకోని కంపెనీ నిర్మాణం రద్దు చేసేందుకు సంబంధిత అనుమతులను తీసుకొస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులతో మాట్లాడి ఆందోళనను సద్దుమనిగించారు.

## ముమ్మురంగా వాహనాల తనిఖీ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిజాంపేట మండల కేంద్రంలో వాహన తనిఖీలు చేపట్టామని ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ నిర్వహించామని ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు గాని మద్యం తరలించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయపాల్ రెడ్డి, వేణుగోపాల్, సునీత, కానిస్టేబుల్ రజక్, లక్ష్మణ్ గౌడ్, పాల్గొన్నారు.